పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 99. అజ్ జిల్‌జాల్ సూరా పరిచయం

మదీనాలో అవతరణ. ఇందులో 8 ఆయత్‌లు, ఒక రుకూ ఉన్నాయి.

ఖియామత్ తప్పక వస్తుందని, లెక్క తీసుకోవడం తథ్యం అని రవ్వంత పుణ్యం చేసిన వారికి కూడా బదులుగా బహుమతి లభిస్తుందని, రవ్వంత అయినా పాపం చేసిన వానికి కూడా ప్రతిఫలంగా శిక్ష విధించబడుతుందని ఈ సూరాలో అల్లాహ్ స్పష్టం చేస్తున్నాడు. నమాజ్ చేయకపోవడం, తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపటం పెద్ద పాపాలు. పెద్ద పెద్ద పాపాలు చేస్తున్నవారి పర్యవసానం ఏమవుతుందో బాగా ఆలోచించవలసిన విషయం. మామూలు పాపాలకు శిక్ష ఉండగా, పెద్ద పాపాలకు శిక్ష ఎందుకు ఉండదు? దైవదర్బారులో భూమి సాక్ష్యమిస్తుంది. ఈ మనిషి ఫలానాచోట, ఫలానా సమయంలో ఈ పాపం చేశాడు. ఈ నేరం చేశాడు అంటుంది. ఒక న్యాయస్థానంలో నేరస్తుడని, నమ్మకద్రోహి అనీ, దుష్టుడని రుజువు అయినప్పుడు, శిక్ష నుండి ఎలా తప్పించుకోగలడు.

## 99. అజ్ జిల్‌జాల్

**ఆయత్‌లు : 8** **అవతరణ : మదీనాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) భూమి పూర్తి తీవ్రతతో కుదిపివేయబడినప్పుడు (అంటే భూమిలో తీవ్ర భూకంపం వస్తుంది).

(2) మరియు భూమి తనలోని భారాన్నంతటినీ బయటకు విసరి వేస్తుంది.

(3) మనిషి అంటాడు, దీనికేమి అయిపోయింది

(4) ఆ రోజు అది తన సంగతులను వినిపిస్తుంది. (మనిషి భూమిపై ఎటువంటి కర్మలు చేస్తూ ఉన్నాడో)
(5) ఎందుకంటే దాని ప్రభువు దానికి ఇలా చేయాలని ఆజ్ఞాపించి ఉంటాడు.

(6) ఆ రోజు ప్రజలు (సమాధుల నుండి లేచి) వివిధ వర్గాలలో చేరిపోతారు. (అంటే ఏకేశ్వరోపాసన చేసేవారు, షిర్క్‌చేసేవారు, బిద్‌అత్ చేసేవారు వగైరా) వారికి వారి కర్మలను చూపెట్టబడాలని

آیاتها 8 — 99 سورة الزلزلة مدنية — رکوعها 1

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا زُلْزِلَتِ الْاَرْضُ زِلْزَالَهَا ﴿1﴾

وَاَخْرَجَتِ الْاَرْضُ اَثْقَالَهَا ﴿2﴾

وَقَالَ الْاِنْسَانُ مَا لَهَا ﴿3﴾

يَوْمَئِذٍ تُحَدِّثُ اَخْبَارَهَا ﴿4﴾

بِاَنَّ رَبَّكَ اَوْحٰى لَهَا ﴿5﴾

يَوْمَئِذٍ يَّصْدُرُ النَّاسُ اَشْتَاتًا لِّيُرَوْا اَعْمَالَهُمْ ﴿6﴾

| | |
|---|---|
| (7) కనుక ఏ కాస్త పుణ్యం చేసుకున్నా అతడు దాన్ని చూసుకుంటాడు. | فَمَنۡ يَّعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٍ خَيۡرًا يَّرَهٗ ؕ ﴿7﴾ |
| (8) ఇంకా ఏ కాస్త పాపం చేసుకున్న వాడయినా దాన్ని అతడు చూసుకుంటాడు. | وَمَنۡ يَّعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٍ شَرًّا يَّرَهٗ ﴿8﴾ ع 1/8 24 |

1 – 8 వాక్యాలు

ఖియామత్ నాడు మనిషి కర్మలకు భూమి సాక్ష్యం ఇస్తుంది. హదీసులో ఇలా ఉంది. దైవప్రవక్త (స) ఈ ఆయత్ పఠించి అడిగారు, "భూమి సంగతులు ఏవో మీకు తెలుసా?" అని. "దైవం, మరియు దైవప్రవక్తకే బాగా తెలుసు"అ నిస హాబావి న్నవించుకున్నారు.ఆ యన( స)ెలవిచ్చారు,' 'దానిస ంగతులుఇ వి.ఫ లానాదాసుడు లేక ఫలానా దాసురాలు భూమిపై చేసిన దానికంతటికీ భూమి సాక్ష్యం ఇస్తుంది. ఫలానా ఫలానా వ్యక్తి ఫలానా ఫలానా కర్మలు, ఫలానా ఫలానా రోజు చేశాడు అంటుంది." (తిర్మిజి, అస్‌హాబు స్సిఫ్ఫుతుల్ ఖియామ, మస్నద్ అహ్మద్ 2వ భాగం, 374వ పేజి)